విద్యాశాఖ నిర్లక్ష్యంతో విద్యకు దూరమైన పిల్లలు

విశాలాంధ్ర-జీకే వీధి : పాఠశాల ఉపాధ్యాయుడు ఉద్యోగ విరమణ చేసి నెలరోజులు కావస్తున్న మరో ఉపాధ్యాయుడు ని నియమించక పోవడంతో పిల్లల విద్యపై విద్యాశాఖ అధికారులు శ్రద్ధ చూపక చూపకపోవడంతో విద్యకు పిల్లలు దూరమవుతున్నారని పిల్లలు తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. మండల, జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి మండలంలో జరిగిన ఘటనే నిదర్శనమని వారు అన్నారు. గూడెం కొత్తవీధి మండలం మొండిగడ్డ పంచాయతీ గుడివాడ గ్రామా పాఠశాల ఉపాధ్యాయుడు సాగిన చిట్టిబాబు ఆగస్టు నెలలో ఉద్యోగ విరమణ చేశారు. నెల రోజులు కావస్తున్న ఉపాధ్యాయుడునీ నియమించలేదని విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగా మా పిల్లలు విద్యకు దూరమయ్యారన్నారు. దీంతో పిల్లలు నెల రోజుల నుండి విద్యకు దూరంగా ఉన్నారని ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు గుడివాడ గ్రామానికి ఎంపీపీ పాఠశాలకు తక్షణమే ఉపాధ్యాయుడు ని నియమించాలని లేదంటే జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయంపై తీసుకువెళ్తామని గ్రామస్తులు, పిల్లల తల్లిదండ్రులు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-అరకులోయ : పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని మహిళా డిగ్రీ ఇన్చార్జి ప్రిన్సిపల్ పి.చలపతి అన్నారు. స్వచ్ఛత హి కార్యక్రమల్లో భాగంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ పటాసి చలపతిరావు ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు, డిగ్రీ కళాశాల సిబ్బందితో బుధవారం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో కలిసి అధ్యాపకులు కళాశాల నుండి అరకులోయ నాలుగు రోడ్ల కూడలి వరకు పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్మాణం, మొక్కలు నాటడం వంటి అంశాల పట్ల అవగాహన కల్పించే నినాదాలతో ర్యాలీగా వెళ్లి మానవహారంగా ఏర్పడి సామూహికంగా స్వచ్ఛ భారత్ ప్రతిజ్ఞ చేసారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రాజకుమార్, అధ్యాపకులు బాలరాజు, ధర్మారావు, బలరాం ఇతర అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వరదల కారణంగా ఆస్తి, ప్రాణ నష్టం కలిగిన కుటుంబాలకు త్వరితగతిన సాయం చేయాలి

- బాధిత కుటుంబాలకు 25వేలు ఆర్థిక సాయంతోపాటు అన్నిరకాల నిత్యావసరాల సరుకులు ప్రభుత్వం అందించాలి
- రెవిన్యూ పట్టా భూములకే కాకుండా ఆర్ఓ ఆర్ఎఫ్ పట్టాలున్న భాదిత కుటుంబాలకు కూడా నష్టపరిహారం అందించాలి
- సీపీఐ అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణతో జిల్లా సమితి బృందం

విశాలాంధ్ర-పాడేరు : భారీ వరదల కారణంగా ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలిగిన కుటుంబాలకు త్వరితగతిన సహాయం అందించాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ(సీపీఐ) అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ అన్నారు.భారీ వర్షల కారణంగా నష్టపోయిన జికెవీధి మండలం గాలికొండ పంచాయతీ చాట్రాపల్లి గ్రామంలో ప్రాణ నష్టం ఆస్తినష్టం జరిగిన వారితో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా నష్ట పోయిన ప్రజలకు ప్రభుత్వం తక్షణమే ఆదుకొనేలా చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) అల్లూరి సీతారామరాజు జిల్లా సమితి బృందంతో కలిసి గురువారం కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం అందించిన అల్లూరి జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ ఈసందర్బంగా వారు మాట్లాడుతూ జికెవీధి మండలంలో చాలా గ్రామాలు భారీ వరదలు కారణంగా నీటమునిగి కుప్పకూలాయని విచారం వ్యక్తం చేశారు. గుమ్మిరేవులు, నేరేడుపల్లి, చాట్రాయిపుట్టు ప్రాంతాలలో ప్రాణ నష్టాలు, ఆస్తి నష్టాలు విపరీతంగా జరిగిందన్నారు. స్థానిక అధికారులు పర్యవేక్షణ కోసం వెళ్లి పూర్తి స్థాయిలో విచారణ చేయకుండానే వెనుతిరిగి వెళ్లిపోతున్నా రన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జికెవీధి మండలం ఇతర గ్రామాలలో వరదలు కారణంగా పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డ భూములు సాగుకు అనుకూలంగా తయారుచేసి, అనుకూలంగా చేసి రైతులకు అప్పజెప్పాలన్నారు. అనుకూలంగా లేని భూముల రైతులకు మరో చోట ప్రత్యామ్నాయం చూపి న్యాయం చేయలని వారి డిమాండ్ చేశారు. రెవిన్యూ పట్టా భూములకే నష్ట పరిహారం ఇస్తామనడం సరైంది కాదన్నారు. ఆర్ ఓ ఆర్ ఎఫ్ పట్టాలున్న వరద భాదిత కుటుంబాలకు కూడా నష్టపరిహారం అందించాలన్నారు.భాధిత కుటుంబాలకు రూ. 25 వేలతో అన్నిరకాల నిత్యావసర సరుకులు అందజేయాలనీ ప్రభుత్వా నికి కోరుతున్నామన్నారు. ఉన్నతధికారులు తక్షణమే స్పందించి వెళ్లి రీ సర్వే చేయాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జికెవీధి మండలం ఇతర గ్రామాలలో వరదలు కారణంగా పెద్దపెద్ద గోతులు ఏర్పడ్డ భూములు సాగుకు అనుకూలంగా తయారుచేసి, అనుకూలంగా లేని భూముల రైతులకు ప్రత్యామ్నాయం చూపి న్యాయం చేయగలరు. ఈ కార్యక్రమంలో నాయకులు కె. రాజశేఖర్, రాధకృష్ణ, పోతురాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

యువగళం, వారాహి యాత్రలు కార్యకర్తలకు ఆయుధంలా పనిచేశాయి

బూతు స్థాయిలో పనిచేసిన కూటమి కార్యకర్తలను ప్రభుత్వం గుర్తించాలి

విశాలాంధ్ర-జి.మాడుగుల : మండల కేంద్రంలో గురువారం నాడుతెలుగుదేశం పార్టీ జి.మాడుగుల యూనిట్ ఇంచార్జ్ మత్స్యరాస నారాయణ రాజు మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగ నోటిఫికేషన్లు లేక అనేకమంది నిరుద్యోగ యువత వైసిపి పాలనలో అబద్ధపు హామీలు తప్ప, రాష్ట్ర అభివృద్ధి, రాజధాని నిర్మాణం శూన్యం అనే గ్రహించి రాజకీయ ఉద్యమంలో పాల్గొని 11 స్థానాలకే పరిమితమయ్యేలా గత ప్రభుత్వాన్ని గెద్దె దించడంలో కూటమి కార్యకర్తలు బూతు స్థాయిలో కృషి చేశారు. రాష్ట్రంలో లోకేష్ బాబు యువగళం పాదయాత్ర ప్రభావం వల్ల తెదేపా కార్యకర్తలు ప్రజల్లో గత ప్రభుత్వం వైఫల్యాలను బూత్ స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లడానికి యువగల పాదయాత్ర కార్యకర్తలకు ఒక ఆయుధంగా పనిచేసింది. మరోవైపు చంద్రబాబునాయుడు రాకదలిరా అంటూ సమావేశాలు పెట్టి రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని, అహంకారంతో ఎన్నడూలేని పాలన వైసిపి ప్రభుత్వం రాజకీయ దుర్వినియోగన్ని కళ్లకుకట్టినట్టు చంద్రబాబునాయుడు ప్రజలకు చూపించారు. వీటితో పాటు బాబు అరెస్ట్, సూపర్ సిక్స్ వంటి కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లడంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జులు, కుటుంబ సాధికారిక సారథులు బూతు స్థాయిలో కష్టపడ్డారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత కార్యకర్తలకు ఉపాధి లభిస్తుందని కూటమి కార్యకర్తలు ఎదురుచూస్తున్నారు. వారాహి యాత్ర ద్వారా పవన్‌కళ్యాణ్ జన సైనికులతో రాష్ట్ర ప్రజలకు వైసిపి అరాచకపాలనకు ఎదురు వెళ్లడంలో జనసైనికులు కీలక పాత్ర వహించేరు. సోషల్ మీడియా ప్రసార సాధకాలైన వాట్సఅప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రం, ట్విట్టర్, యూట్యూబ్ ద్వారా ప్రజలకు సమాచారాన్ని చేరవేయడంలో జనసైనికులు కృషి చేశారు. ప్రభుత్వం ఆలోచించి కూటమి కార్యకర్తలకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం కొనుదెల పవన్ కళ్యాణ్ కూటమి కార్యకర్తలపట్ల ఆలోచించాలని కార్యకర్తలు అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత ప్రధాన కార్యదర్శి లకే రామక్రిష్ణ, కోరపల్లి పంచాయతి కొరబు శ్రీనివాసనాయుడు (యూనిట్ ఇంచార్జీ), కెవివి ప్రసాద్ (బూత్ ఇంచార్జీ)లోచెలి సత్యనారయణ (బూత్ ఇంచార్జీ) తుర్రే అనంద్ రాజు (బూత్ ఇంచార్జీ) మత్స్యరాస. భనుచందర్ రాజు (బూత్ ఇంచార్జీ) జనసేనా పార్టీ నాయకులు తెరవాడ వెంకట రమణ పాల్గొన్నారు.

చట్రాపల్లి బాధితులకు శాస్త్రవేత్త 'ఆశ తులాల' ఆర్థిక సాయం

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలంలో ఇటీవల తుఫాను ప్రభావంతో కొండ చర్యలు విరిగిపడి తీవ్రంగా గాయపడిన గాలికొండ పంచాయితీ చట్రాపల్లి బాధితులు విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారని పత్రికల ద్వారా తెలుసుకున్న శాస్త్రవేత్త ఆశ తులాల ఆర్థిక సహాయాన్ని ఆంధ్ర మెడికల్ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణ్ రావుకి పంపించడంతో ఆయన విశాఖ కేజీహెచ్ సూపరింటెంట్ డాక్టర్ శివానంద, వైద్యులు సునీత రజని కుమార్ ద్వారా బాధిత గిరిజన కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం

విశాలాంధ్ర-అరకులోయ : పౌష్టిక ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం అని స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ వారు నిర్వహించిన పౌష్టిక ఆహార ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం మాట్లాడారు. స్థానికంగా దొరికే ఆకుకూరలు, ఇతర కూరగాయలు పిండి పదార్థాలు వంటి పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. మండలంలోని అన్ని సెక్టార్ పరిధిలోని అంగన్వాడి సెంటర్లకు సంబంధించిన అంగన్వాడి కార్యకర్తలు, బాలింతలు, గర్భిణీలతో కలిసి పౌష్టికాహార మాసోత్సవాలు స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గర్భిణిలకు, బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తలుపై ఆయన అవగాహన పరిచారు. స్థానికంగా దొరికే కూరగాయలతో మెరుగైన సంపూర్ణ ఆరోగ్యం జరుగుతుందన్నారు. అలాగే గిరిజన సాంప్రదాయ వంటకాలు తీసుకోవడంవల్ల మంచి ఆరోగ్యం కలుగు తుందన్నారు. రాగి, సామలు, ఆకు కూరలు, రాజ్మా, చిక్కుళ్ళు, బెండకాయలు, గోంగూర, వంటివి వాడకంతో పాటు అంగన్వాడి సెంటర్‌లో దొరికే పౌష్టికాహారం తీసుకోవడం వల్లన సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. తద్వారా గర్భిణీలు, బాలింతలు, రక్తహీనత నుంచి బయటపడవచ్చు అని ఆయన అన్నారు. ఇంటి పెరటిలో అన్ని రకాల కూరగాయలు సాగు చేసుకోవచ్చని ఆయన సూచించారు. గర్భిణీలు, బాలింతలు ఎటువంటి ఆహారం తీసుకుంటే తల్లి బిడ్డల ఆరోగ్యం బాగుంటుందో అన్నది ఎమ్మెల్యే సంపూర్ణంగా అవగాహనపరిచారు. అంతే కాకుండా పౌష్టిక ఆహారంతోనే రక్తహీనత నివారించవచ్చని ఆయన అన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాన్ని అరికట్టేందుకు అందరు సమిష్ట కృషిచేయాలని ఆయన అంగనవాడి ఆయా, టీచర్‌లకు పిలుపునిచ్చారు. జెడ్పిటిసి శెట్టి రోషిణి, పద్మాపురం సర్పంచ్ పెట్టేలి సుస్మిత పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా గర్భిణులకు బాలింతలకు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లపై వాటి జాగ్రత్తలపై వారు అవగాహన పరిచారు. అనంతరం గర్భిణులకు బాలింతలకు ఏర్పాటు చేసిన సీమంతాన్ని ఎమ్మెల్యే ద్వారా ఘనంగా నిర్వహించారు. అనంతరం గర్భిణులకు బాలింతలకు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారం రుచి చూసి అమోఘం అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేష్, ఐసిడిఎస్ పిఓ డి.శారద, సూపర్వైజర్, పార్వతి, లక్ష్మి, అరుణతోపాటు మండలంలో అన్న అంగనవాడి కార్యకర్తలతో పాటు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర-2047పై అందరికీ అవగాహన ఉండాలి : సంయుక్త కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : జిల్లా అధికారులందరికీ స్వర్ణాంధ్ర 2047 గూర్చి అవగాహన ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్ స్పష్టం చేసారు. గురువారం ఉదయం కలెక్టరేట్ వీసీ హాలులో విజన్ ప్లాన్ స్వర్ణాంధ్ర 2047పై జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ప్రతి శాఖలో ప్రస్తుత లక్ష్యాలు, రాబోయే ఐదేళ్లలో సాధించబోయే ఫలితాలపై ముందస్తు ప్రణాళికలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలన్నారు. నివేదిక తయారీలో గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ప్రణాళికలను రచించాలని చెప్పారు. లక్ష్య సాధనలో ప్రతి ఏటా 15 శాతం ఆర్థిక పురోగతి కనిపించాలని, ఆవిధంగా రాబోయే ఐదేళ్ల వరకు, ముందస్తు ప్రణాళిక తయారుచేయాలని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా మండల స్థాయి ప్రణాళిక సిద్ధం చేయాలని, అందులో ప్రజల, రాజకీయ ప్రతినిదుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆర్థికవృద్ధి సాధించే రంగాలపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. విద్యా, వైద్య, మౌలిక వసతులు, ఇతర సెక్టార్లకు ప్రాతినిధ్యం ఇవ్వాలని తెలిపారు. జిల్లాలో పర్యాటక, వ్యవసాయ అనుబంధ రంగాలు, పరిశ్రమలు తదితర రంగాల్లో ఆర్థిక పురోగతి ఉండే అవకాశం ఉన్నందున ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. లక్ష్య సాధనలో పేదలందరికీ తప్పనిసరిగా ఇల్లు, ఉచిత వైద్య సేవలు లభించాలని, అర్హులైన వారికీ పింఛను అందాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభలు నిర్వహించాలని, ఆ సభలో ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ, రానున్న ఐదేళ్లలో చేపట్టబోయే ప్రణాళికలను, ఆర్థికవృద్ధి గురించి గ్రామస్తులకు వివరించాలని చెప్పారు. ఇందుకోసం ఆ పంచాయితీకి సంబంధించిన సమగ్ర సమాచారం ఉంచుకోవాలని జేసి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేలా వ్యవసాయ అనుబంధ శాఖలు పనిచేయాలని జిల్లా కలెక్టరు ఏ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాథమిక రంగాలైన వ్యవసాయ, మత్స్య,పశుసంవర్ధక, ఉద్యానవన, ప్రకృతి వ్యవసాయశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిలా కలెక్టరు మాట్లాడుతూ ప్రతి శాఖ లక్ష్యాలు నిర్దేశించుకొని, వాటిని పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో రసాయన ఎరువులు వాడకం తగ్గించాలని, భూసార కార్డులు రైతులకు అందించి భూమికి తగిన మోతాదులో మాత్రమే ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ విధానాలపై ప్రచారం చేయాలని, తక్కువ పెట్టుబడితో దిగుబడులు సాధించేలా రైతులకు శిక్షణ, సలహాలు అందించాలని తెలిపారు. ఇక్రాప్ బుకింగు నూరుశాతం నమోదు చేయాలని తెలిపారు. వర్షాలకు దెబ్బతిన్న పంటల వివరాలు గ్రామసభలు నిర్వహించి తీసుకోవాలని తెలిపారు. చిరుధాన్యాలు, ఉద్యాన పంటల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని తెలిపారు.సి.ఆర్.సి.సి. కార్డుల దారులకు అయిదుకోట్ల రూపాయలు రుణాలు అందించాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు కలెక్టరు తెలిపారు. ఆమేరకు రుణాలు అందించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో అయిదువేల మెట్రిక్ టన్నులు మత్స్య సంపద దిగుబడిని లక్షంగా పనిచేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు. నూతవ సాగు పద్ధతులు ఆవిష్కరించాలని, కేజ్ కల్చరు ద్వారా సాగును ప్రోత్సహించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. పశుసంవర్ధక శాఖకు సంబంధించి పాలదిగుబడిని పెంచాలని, పశు సంపద వృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయ పార్వతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బుధవారం ఉదయం బంద లుప్పి, మక్కువ, సంబర, మామిడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆసుపత్రి రికార్డ్స్, మందుల స్టాక్ పొజిషన్ పరిశీలించి తగిన సూచనలిచ్చారు. ల్యాబ్ తనిఖీ చేసి మలేరియా, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు, నివేదికలు పరిశీలించారు. ప్రతీ నెలా నమోదవుతున్న జ్వరపీడితుల వివరాలు పరిశీలించారు. జ్వరాలు ఎక్కువగా వున్న గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డెమో సన్యాసిరావు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలి : కలెక్టర్

విశాలాంధ్ర-గరుగుబిల్లి/పార్వతీపురం : పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అన్నారు. గురువారం జట్టు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మన బడి-మన తోట కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ప్రకృతి వ్యవసాయంపై మరింత అవగాహన పెంచడం కోసమే మన బడి- మన తోట కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చదువుకునే విద్యార్థులలో అధిక శాతం రక్తహీనతతో బాధపడుతున్నారని, వారికీ మరింత పౌష్టికాహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. పౌష్టికాహారం ఏదో రైస్,కూర పెట్టేస్తున్నాం అనుకోకుండా, ఉపాధ్యాయులు ఖాళీ సమయాల్లో స్కూల్ ఆవరణలో విద్యార్థులతో ఆకు కూరలు, కూరగాయలు పండించడం నేర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పండించిన సేంద్రియ ఆకుకూరలు, కూరగాయల్లో అధిక పోషకాలు ఉంటాయని వాటిని పిల్లలకు అందించడం వల్ల పిల్లల్లో హిమోగ్లోబిన్ పెరిగి, రక్తహీనత తగ్గుతుందని కలెక్టర్ వివరించారు. ఉపాధ్యాయులు కూడా కొత్త కొత్త విషయాలను సేకరించి వాటిపై అవగాహన కల్పించుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవడం కోసమే తోటపాలెం జట్టు ట్రస్ట్, జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఈశిక్షణా తరగతులను నిర్వహించడం జరిగిందన్నారు. పిల్లలకు స్కూల్‌లలో ప్రకృతి వ్యవసాయం అలవాటు చేయడం వల్ల పిల్లలు వారి ఇంటి వద్ద కూడా కూరగాయలు పెంచడానికి ఆసక్తి చూపుతారని తెలిపారు. అందువల్ల మొక్క నాటే విధానం, వేర్లు, మొక్క పెరగడానికి పురుగు ఎలా వృద్ధి చెందుతుందనే అవగాహన, ఆసక్తి పిల్లల్లో పెరుగుతాయని కలెక్టర్ అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసేవారికి ప్రభుత్వం ప్రోత్సహకాలు కల్పిస్తోందని చెప్పారు. ప్రకృతితో కలిసి జీవించడం ప్రతీఒక్కరు అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం మన బడి-మన తోట ప్రకృతి వ్యవసాయ గీతాల పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ డిడిఎం పి.దినేష్‌రెడ్డి, జిల్లా టూరిజం అధికారి నారాయణ రావు, జిల్లా విద్యాశాఖాధికారి పగడాలమ్మ, ప్రకృతి వ్యవసాయ రీజినల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వి. కృష్ణారావు, డివిజనల్ ప్రోజెక్టు మేనేజర్ పి.షణ్ముఖ రావు, ప్రకృతి వ్యవసాయ మోడల్ మండల రీజినల్ కోఆర్డినేటర్ కే.రమాప్రభ, విశ్రాంత ఉపాధ్యాయులు పి.ఎస్.ప్రకాశరావు, జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహారాజ్, రచయితలు, ఉపాధ్యాయులు, జట్టు ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్ల మరమ్మతులకు రూ.11.75 కోట్లు మంజూరు : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వం రూ. 11.75 కోట్లు మంజూరు చేసిందని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ తెలిపారు.జిల్లాకు సంబంధించి రూ.11.75 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు సమర్పించినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం ఈ నెల 18న జి.ఓ ఆర్ టి సంఖ్య 53 జారీ చేసిందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో స్టేట్ హైవే రోడ్‌లకు, జిల్లా ప్రధాన రహదారులకు అత్యవసర మరమ్మతులు, ప్యాచ్ వర్క్‌లను చేపట్టుటకు రూ.290.40 కోట్ల మొత్తానికి పరిపాలనా అనుమతిని ఇచ్చిందని ఆయన అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2024 జూలై నెలలో భారీ వర్షాలు/వరదలు కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రహదారులను ఇందులో చేపట్టడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రధాన జిల్లా రోడ్లు (ఎండీఆర్), స్టేట్ హైవే (ఎస్‌హెచ్) రోడ్ల అత్యవసర మరమ్మతులు, ప్యాచ్ పనులకు రూ.11.75 కోట్లతో అంచనాలు సమర్పించగా ప్యాచ్ వర్క్ కింద రూ.2 కోట్లతో 72.76 కిలోమీటర్లు, అత్యవసర మరమ్మతుల కింద రూ .9.75 కోట్లతో 128.66 కిలోమీటర్ల మేర మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. 85.88 కిలోమీటర్ల ఎస్‌హెచ్ మరమ్మతులు చేపట్టనుండగా అందులో 19 కిలోమీటర్లను రూ.61 లక్షలతో ప్యాచ్ వర్క్, 66.88 కిలోమీటర్లు రూ.4.60 కోట్లతో అత్యవసర మరమ్మతులు చేపట్టనున్నట్లు వివరించారు. ఎండీఆర్ కింద 115.53 కి.మీ మరమ్మతులు చేపట్టనుండగా అందులో ప్యాచ్ వర్క్ కింద రూ.1.39 కోట్లతో 53.76 కి.మీ.లు, రూ.5.15 కోట్లతో 61.78 కి.మీ.లను అత్యవసర మరమ్మతుల కింద చేపట్టనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 201.42 కిలో మీటర్లను మరమ్మతులు చేయడం జరుగుతుందన్నారు.

వైసీపీ మన్యం జిల్లా అధ్యక్షుడుగా పరీక్షిత్‌రాజును కొనసాగిస్తూ ఉత్తర్వులు

విశాలాంధ్ర- కురుపాం : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మన్యం జిల్లా అధ్యక్షుడుగా శత్రు చర్ల పరీక్షిత్తు రాజుకు మరోసారి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మన్యం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. మాజీ ఉప ముఖ్యమంత్రిలు పుష్పశ్రీవాణి, రాజన్న దొర మాజీ ఎమ్మెల్యేలు జోగారావు, కళావతి మన్యం జిల్లా నాలుగు నియోజకవర్గాల ప్రజలు, నాయకులు కార్యకర్తలు పరీక్షిత్తురాజుకు శుభాకాంక్షలు తెలిపారు.

హత్యకేసులో నిందితుడుకి జీవితకాల కఠిన కారాగారశిక్ష విధించిన న్యాయస్థానం

పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ
ఎస్.వి.మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం/బలిజిపేట : మన్యంజిల్లాలోని బలిజిపేట పోలీసు స్టేషనులో 2019సంవత్సరంలో నమోదైన హత్యకేసులో నిందితుడుకు 2 వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్ట్, పార్వతీపురం జడ్జి ఎస్ దామోదర్‌రావు జీవితకాల కఠిన జైలుశిక్ష, రూ. 1,000/- లు జరిమానా విధిస్తూ గురువారం తీర్పు వెల్లడించినట్లు పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. వివరాల్లోకి వెళ్ళితే పార్వతీపురం మన్యం జిల్లా, బలిజిపేటమండలం, పెదపెంకి గ్రామంనకు చెందిన బట్టి వెంకటరావుని అదే గ్రామానికి చెందిన ముద్దాయి మత్స అప్పలనాయుడు ఎలక్షన్స్ కోసం జరిగిన చర్చలో కోపంతో కర్రతో తలపై కొత్తగా మృతుడు అక్కడికక్కడే స్పృహ తప్పి పడిపోగా తన బంధువులు హాస్పిటల్‌లో జాయిన్ చేయగా మే 20,2019 నాడు చికిత్స పొందుతో చనిపోయినాడు. మృతుడుకొడుకు దత్తిరమేష్ ఇచ్చిన పిర్యాదు మేరకు బలిజిపేట పోలీస్‌స్టేషన్‌లో కేసును అప్పటి ఎస్ఐ రవి కేసు నమోదు చేశారు. అనంతరం ఈకేసును అప్పటి బొబ్బిలి సిఐ బిఎండి ప్రసాదరావు దర్యాప్తు చేసి, నిందితుడుని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈకేసులో ప్రాసిక్యూషను పూర్తయ్యే విధంగా బలిజిపేట పోలీసులు చర్యలు చేపట్టగా, నిందితుడుపై నేరారోపణలు రుజువు కావడంతో సదరు నిందితుడుకి జీవిత కాలం కఠినజైలుశిక్ష, 1,000/- రూపాయల జరిమానా విధిస్తూ 2వ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కోర్ట్, పార్వతీపురం జడ్జి ఎస్.దామోదర్‌రావు గురువారం తీర్పు వెల్లడించారని తెలిపారు. ఈకేసులో నిందితుడుపై నేరం నిరూపణ అయ్యేవిధంగా పోలీసువారి తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు గొర్లె వెంకటరావు వాదనలు వినిపించగా, పార్వతీపురం డిఎస్పీ పర్యవేక్షణలో సిఐ పార్వతీపురం రూరల్ సర్కిల్, బలిజిపేట ఎస్ఐ వై సింహాచలం, కోర్టు కానిస్టేబుల్ టి .కాశయ్య, బి త్రినాద్ సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పర్చారన్నారు. ఈ కేసులో నిందితుడుకి శిక్షపడే విధంగా పోలీసు తరుపున వాదనలు వినిపించిన స్పెషల్ పి.పి గొర్లె వెంకటరావు, అప్పటి దర్యాప్తుఅధికారయిన సీఐ ప్రసాదరావు, ఎస్ఐలు, పార్వతీపురం రూరల్ సిఐ గోవిందరావు, బలిజిపేట ఎస్ఐ వై.సింహాచలం, కోర్టు కానిస్టేబుల్స్ కాశయ్య, త్రినాద్‌ని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్‌రెడ్డి అభినందించారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుదాం

విశాలాంధ్ర-పాలకొండ : మండల పరిధి వెలగవాడ గ్రామ సచివాలయ పరిధిలో గురువారం గల పి.ఆర్.రాజపేటలో సచివాలయ కార్యదర్శి బొమ్మాలి ప్రసాదు స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛత నినాదాలు చేస్తూ మానవహారం చేపట్టడం జరిగింది వెలగవాడ గ్రామపంచాయతీను స్వచ్ఛభారత్ గా తీర్చిదిద్దుదాం అని కార్యదర్శి బి ప్రసాద్ తెలిపారు.అభ్యుదయ రైతు కండపు ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ వల్ల మన పర్యావరణాన్ని కాపాడుకోవచ్చునని ఈనాటి అకాల వర్షాలకు తుఫాన్లు రావడానికి మన పర్యావరణాన్ని కాపాడలేకపోవడమే కారణం. ఇకనుంచి మన గ్రామాన్ని స్వచ్ఛభారత్ గా తీర్చిదిద్దాలని ఆయన తెలిపారు. బహిరంగ మలవిసర్జన సాంఘిక దురాచారమని దీనిని పూర్తిగా వ్యతిరేకిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది స్కూల్ టీచర్ నిర్మల టీచర్ అంగన్వాడి వర్కర్స్ గ్రామ ప్రజలు విద్యార్థులు గ్రూప్ సభ్యులు సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

40 లీటర్ల నాటు సారాతో పట్టుబడ్డ వ్యక్తి అరెస్ట్

విశాలాంధ్ర-సీతంపేట : మన్యంలో ఉదయం8.00 గంటల సమయంలో సీతంపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జగదీష్ నాయుడు తన సిబ్బందితో నారాయణగూడ గ్రామ సందర్శనకు వెళ్ళిన సమయంలో సవర నాగభూషణ రావు అనే వ్యక్తి నాటుసారాను తయారుచేస్తుండగా పట్టుబడ్డాడు. అక్కడ 40 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని, 200 లీటర్ల పులియబెట్టిన బెల్లం ను ధ్వంసం చేసినట్లు కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి ప్రజలు సహకరించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్వచ్ఛత హీ సేవ కార్యక్రమానికి పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కె. శ్రీనివాస్ కోరారు. కార్యక్రమంలో భాగంగా గురువారం పురపాలక కార్యాలయం నందు మున్సిపల్ సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయడం చేశారు. అనంతరం పురపాలక సంఘం పరిధిలోగల మున్సిపల్ స్కూల్లు నందు స్వచ్ఛత ప్రతిజ్ఞ సచివాలయ వార్డు శానిటేషన్ సెక్రటరీలు ఆధ్వర్యంలో జరిగింది. వివిధ వార్డుల్లో చేపట్టిన పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి లక్ష్మి, రెవెన్యూ అధికారి రూబేన్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ కెవిటిరాజు, ఏఎస్ఓ. వీరి నాయుడు, హెల్త్ అసిస్టెంట్ రామారావు బి.ఈశ్వరరావు వార్డు శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ రాష్ట్ర అధికారిని కలిసిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడేందుకు పూర్తి సహకారం అందించాలని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ రాష్ట్ర అధికారి లక్ష్మి షాను కోరారు. ఎమ్మెల్యే ఆయనను కలిసి జిల్లాలో వైద్యకళాశాల వివరాలు అందించారు. జిల్లా కేంద్రంలోని మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య సేవలు త్వరగా అందుబాటులోకి వచ్చేలా తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే లక్ష్మి షాను కోరారు. అలాగే మంజూరైన మెడికల్ కళాశాల పనులు వేగవంతానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. జిల్లాలో వైద్య సేవలను మెరుగుకు తన వంతు కృషి చేస్తానని లక్ష్మిషా తెలియజేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామి ముడుపుల పూజలకు పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-సీతానగరం : శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపులపూజలకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలునిర్వహించారు. శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతీ గురువారం జరుగుతున్న పూజలకు సీతానగరం, బొబ్బిలి, మక్కువ, బలిజిపేట,కొమరాడ, గరుగుబిల్లి తదితర మండలాల భక్తులతో పాటు దూర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలి వస్తున్నట్లు ఆలయఅర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, కందాల మురారి, కృష్ణమాచార్యులు, మనోజ్ వంశీకృష్ణమాచార్యులు, కాండూరి రఘురాంలు తెలిపారు. ఈపూజలకు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు, పూలును స్వామివారిని పెద్దఎత్తున అలంకరించిన తీరుభక్తులందరిని ఆకట్టుకుంది.ఒక్కో బ్యాచు భక్తులు రెండున్నర గంటల పాటు ముడుపుల పూజలు చేసి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని వెళ్తున్నారు. అర్చకులతో పాటు కొంతమంది భక్తులే సేవకులుగా ఉండి సేవలు అందిస్తున్నారు. మంచినీటి సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నారు. ఆలయ ధర్మకర్త చెలికాని వెంకట గోపాలకృష్ణ, భారతి దంపతులు నిరుపేదలకు మధ్యాహ్నం భోజనాన్ని అందజేస్తున్నారు.

ఘనంగా పోషణ మహా మాసోత్సవ కార్యక్రమాలు

పౌష్టికాహారం తీసుకోవడం వలన ఎన్నో ప్రయోజనాలు

తక్కువ ఖర్చుతో పౌష్టికాహారాన్ని తయారు చేసుకోవచ్చు : ఐసిడిఎస్ సిడిపిఓ రమణి

విశాలాంధ్ర-చింతపల్లి : పౌష్టికాహార పోషణ మహా మాసోత్సవాలను మండలంలోని వివిధ అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని లంబసింగి సెక్టార్ లెవెల్ ప్రోగ్రాంలో భాగంగా సమగిరి అంగన్వాడి కేంద్రం, కిటుముల పంచాయితీలో బౌడ అంగన్వాడి కేంద్రం, తాజంగి పంచాయతీలోని వంతమామిడి అంగన్వాడి కేంద్రాలలో ఐ సి డి ఎస్ సి డి పి ఓ జీవీ రమణి ఏ సి డి పి ఓ రామలక్ష్మీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా గొందిపాకల, తాజంగి పంచాయతీల సర్పంచ్ లు సాగిన వరలక్ష్మి, వంతల మహేశ్వరి లు విచ్చేశారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు, ఖర్చు తక్కువ కలిగిన పౌష్టికాహారం తీసుకోవడం ఎంత ఉపయోగమో తెలియజేసి ర్యాలీ నిర్వహించారు. తాజంగి పంచాయతీ పరిధిలోని వంతమామిడి అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించి ర్యాలీ చేశారు. ఆయా అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహారం తీసుకునే గర్భిణీలు బాలింతలు, చిన్నారులు తదితర లబ్ధిదారులు హాజరయ్యి అధికారినిలు వివరించే పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వంతమామిడి గ్రామ పెద్ద బోనంగి బాలయ్య పడాల్, రవికుమార్, బౌడ ప్రధమ కోఆర్డినేటర్ తిరుపతిరావు, సెక్టార్ పర్యవేక్షకులు గౌహరున్నీషా, విజయ్ కుమారి, సత్యవతి, ఆయా అంగన్వాడీ కేంద్రాల కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు అంగన్వాడి చిన్నారులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

ఆతిథ్య రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ

శిక్షణను సద్వినియోగం చేసుకోండి... ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్

విశాలాంధ్ర-అరకులోయ : ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో గిరిజన యువతకు అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి వి అభిషేక్ సూచించారు. స్థానిక యూత్ శిక్షణ కేంద్రంలో ఆతిథ్య రంగంలో శిక్షణ పొందుతున్న 60 మంది గిరిజన యువతకు శిక్షణ సామాగ్రిని కిట్లను పిఓ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన కింద యువతకు శిక్షణ అందిస్తున్నారని చెప్పారు. ఆతిథ్య రంగంలో అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు పొందాలని సూచించారు. శిక్షణాకాలంలో ఉచిత భోజన వసతి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ఆతిథ్య రంగంలో ఉపాధి అవకాశాలు కల్పిస్తారని పేర్కొన్నారు. ఎంపిక చేసిన 60 మంది యువతకు నాలుగు నెలలు శిక్షణ అందిస్తారని చెప్పారు. శిక్షణాకాలంలో ఉచితంగా భోజనం వసతి సౌకర్యం కల్పిస్తారని అన్నారు. ఇప్పటివరకు 178 మందికి శిక్షణ అందించగా 168 మంది వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు పొందారని స్పష్టం చేశారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని ఉపాధి అవకాశాలు అందాలని చెప్పారు. ఆదిత్య రంగంలో విదేశాలలో మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఎక్కడ ఎలా మాట్లాడాలో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని కుటుంబాలకు ఆర్థిక ఆసరాగా నిలబడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ మరియు శిక్షణ సంస్థ జేడీఎం కళ్యాణి, గురుకులం ప్రిన్సిపాల్ పి ఎస్ ఎన్ మూర్తి, దస పల్లా మేనేజర్ రత్నం, ఇన్స్ట్రక్టర్లు వర్మ, రవి, మధు తదితరులు పాల్గొన్నారు.

మండలంలో మలేరియా డెంగ్యూ నివారణకు ప్రత్యేక చర్యలు

సహాయక మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలోని అనంతగిరి, భీమవరం, లంగుపర్తి పిన్నకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల హెల్త్ అసిస్టెంట్లకు అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో కాశీపట్నం గ్రామ సచివాలయం కార్యాలయంలో గురువారం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మలేరియా అధికారి మాట్లాడుతూ ఏజెన్సీలో మలేరియా డెంగ్యూ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండలంలోని నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి మలేరియా బాధిత ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దోమల మందు పిచికారీని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు . ఈ సందర్భంగా ఎం పి హెచ్ ఈవో నర్సింగరావు మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో మలేరియా వ్యాధులు అదుపులో వచ్చేలాగా తమ వైద్య బృందం, ఆరోగ్యశాఖ క్షేత్ర స్థాయి ఉద్యోగులు, వైద్యులు గ్రామాలను సందర్శిస్తూ మలేరియా బాధితులకు సకాలంలో మెరుగైన చికిత్స అందిస్తున్నామన్నారు గతంతో పోల్చుకుంటే మలేరియా కేసులు తక్కువగా ఉన్నాయన్నారు.మలేరియా కేసులు నమోదైన గిరిజన గ్రామాలను గుర్తించి మొదటి విడత ఏసీఎం మూడు శాతం మందును గిరిజనుల ఇళ్లకు పిచికారీ చేస్తున్నామన్నారు. ఈ మందును ఆదివాసీలు కచ్చితంగా పిచికారీ చేయించుకోవాలని తెలిపారు. ఈ మందుకు వాసన, రంగు ఉండదన్నారు. ఇళ్లల్లో వాసన వస్తుందని కొంత మంది ఆదివాసీలు పిచికారీకి నిరాకరిస్తున్నారని, దీంతో వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులతో కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. గ్రామాల్లో జ్వరం వచ్చిన వెంటనే ఆదివాసీలు ఆస్పత్రికి వచ్చి రక్త పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఆదివాసీలు పసర మందులు, నాటు వైద్యానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ నందయ్య, సబ్ యూనిట్ ఆఫీసర్ బాబురావు, ఎంపీ ఎస్ రామచంద్ర, నాలుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

దేశ రాజకీయాల్లో ఏచూరి కీలక పాత్ర వహించారు

విశాలాంధ్ర-కొమరాడ : దేశ రాజకీయాల్లో ఏచూరి కీలక పాత్ర పోషించారని గురువారం మండల కేంద్రం వద్ద సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల ఘనంగా నివాళులర్పించి చిత్రపటానికి పూలమాలతో అంగన్వాడి టీచర్ అండ్ హెల్పర్లు ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ అండ్ హెల్పర్ల కొమరాడ ప్రాజెక్టు అధ్యక్షులు గౌరమ్మ కార్యదర్శి అనురాధ మరియు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి మాట్లాడుతూ గత గురువారం సిపిఎం పార్టీ అగ్ర నేత పేదల పెన్నిధి అట్టడుగు వర్గాలతో మంచి అనుబంధం ఉన్న వ్యక్తి మరియు, అటు పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ముఖ్యంగా రైతాంగ సమస్యల పైన తెలుగు ఇంగ్లీషు హిందీ మరియు ఇతర భాషల్లో అనర్గళంగా కార్మికుల సమస్యల పైన దళితులుగిరిజనుల వ్యవసాయ కూలీలు సమస్యలపై మాట్లాడిన వ్యక్తిని అలాగే ఆయన జీవితాంతం రాజీ లేని పోరాటం చేసిన మేధావి సీతారాం ఏచూరి దేశ రాజకీయాల్లో గౌరవాన్ని పొందారని అలాంటి వ్యక్తి ఈరోజు మరణించడం అన్ని వర్గాల ప్రజలకు మరియు సిపిఎం పార్టీకి తీవ్ర నష్టదాయకమని ఇలాంటి సందర్భంలో ఆయన యొక్క ఆశయాల సాధన దిశగా అన్ని వర్గాల ప్రజలు భవిష్యత్తులో తమ యొక్క సమస్యలు పైన పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆ విధంగా పోరాటం చేసి సమస్యలు పరిష్కరించుకోవడమే ఆయనకిచ్చిన నిజమైన ఘన నివాళి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమరాడ గరుగుబిల్లి అంగన్వాడి టీచర్లు మరియుహెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాలనీ నిర్మించారు... రోడ్డు నిర్మాణం మరిచారు!

రోడ్డు వేయాలని కాలనీ వాసులు మొర

విశాలాంధ్ర-దేవీపట్నం : పోలవరం ప్రాజెక్టులో నిర్వాసితులుగా మారిన ఏనుగుల గూడెం అగ్రహారం మంటూరు గ్రామాలకు చెందిన సుమారు 600 కుటుంబాలకు ఇందుకూరు శివారు న పునరావాస కాలనీ ప్రభుత్వం నిర్మించింది. కాలనీ అయితే నిర్మించారు కానీ కనీస మౌలిక సదుపాయాలు అయిన రోడ్డును కాంట్రాక్టర్లు విస్మరించారు. సుమారు అర కిలోమీటర్ దూరం ఉన్న రోడ్డు దుర్బేధ్యం గా మారి రాకపోకలకు ఇబ్బంది కరంగా మారింది. అదే కాలనీ నివాసం ఉంటున్న సర్పంచ్ కుంజం రాజామణి ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకొనే నాథుడే లేకపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ రాజామణి కోరుతున్నారు.

నేడే క్రీడాకారులు ఎంపిక

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం నియోజకవర్గం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాల బాలికల అండర్ 14 అండర్ 17 గేమ్స్ అండ్ స్పోర్ట్స్ సెలక్షన్స్ కురుపాం సాయిరాం టెంపుల్ గ్రౌండ్‌లో తేదీ 20న శుక్రవారం బాలుర సెలక్షన్స్ అలాగే తేదీ 21న శనివారం బాలికల సెలక్షన్స్ జరుగుతాయని కురుపాం నియోజకవర్గ ఇన్చార్జ్ వ్యాయామ ఉపాధ్యాయుల బి.మాధవరావు తెలిపారు. ఎస్‌జిఎఫ్ పార్వతీపురం మన్యం సెక్రటరీ ఎం.మురళీ కృష్ణ, విడిఎస్ఎం కార్యదర్శి పి.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ ఎంపిక పోటీలు గురువారం పార్వతీపురం మండలం ఎంఆర్ నగరం మమత పాఠశాలలో ప్రారంభమ య్యాయి. ప్రారంభోత్సవాన్ని ముఖ్య అతిథులుగా ఎంఈఓ కె.ప్రసాద్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు మంతిని వాసుదేవరావు నాయుడు, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఎం.మురళీ, ప్రధానోపాధ్యాయులు డి.విజయ్‌కుమార్‌లు పాల్గొని పోటీలు ప్రారంభించారు. న్యాయ నిపుణులుగా బి.వైకుంఠరావు, బి.చిట్టిబాబు, కె.తిరుపతిరావు, డిటి గాంధీలు వ్యవహరించారు.

నేడు నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలు

విశాలాంధ్ర-సీతంపేట : ఐటీడీఏ ఆధ్వర్యంలో 20.09.2024 తేది శుక్రవారం ఉదయం 10 గంటలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నియోజకవర్గం స్థాయి 4 మండలాల క్రీడాలపోటిలు మండల కేంద్రంలో నిర్వహించబడునని క్రీడల అధికారి జాకబ్ దయానంద్ తెలిపారు. సీతంపేట, భామిని, పాలకొండ, వీరఘట్టం పాఠశాల విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొంటారు అని తెలిపారు. ఈ క్రీడాకారులను సంబంధిత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వారి పర్యవేక్షణలో తీసుకురావాలని తెలిపారు.

సువాసనల రాణి బాస్మతి బియ్యం

అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాదరావు

విశాలాంధ్ర-పాలకొండ : మొదట హరిత విప్లవం నుండి మన వ్యవసాయ శాస్త్రవేత్తలు వ్యవసాయ వరి పరిశోధనా స్థానాల్లో సుమారు 500 వరి రకాలను నిరంతర కృషితో నూతన వరి వంగడాలను రూపొందించారు. వాటిలో కొన్ని రకాలు విత్తనాలు ఔషధ గుణాలు కలిగి కొన్ని ముతక రకాలుగా కొన్ని సువాసన రకాలుగా మధుమేహాన్ని నియంత్రించే నల్ల బియ్యం, ఎర్ర బియ్యం వంటి రకాలకు రూపకల్పన చేశారు.ఏదైనా ఒక వరి వంగడం ప్రాచుర్యం చెందాలంటే దానికి నాలుగు గుణాలు ఉండాలని అభ్యుదయ రైతు కండాపు ప్రసాదరావు చెప్పారు. 1.అధిక దిగుబడి, 2.తెగుళ్ల తట్టుకునేవి 3.తినడానికి అనుకూలంగానూ 4. ఎగుమతికి ప్రాధాన్యంగాను ఉండాలని అన్నారు.ఫుడ్ అండ్ ట్రావెల్ గైడ్ టెస్ట్ అట్లాస్ 2023,24 సంవత్సరానికి సంబంధించి ప్రపంచంలోనే అత్యుత్తమ బియ్యం జాబితాలను విడుదల చేశారు.అందులో మొట్టమొదటి స్థానంలో బాస్మతి బియ్యం నిలిచింది, రెండో స్థానంలో ఇటలీకి చెందిన ఆర్బోరియో, మూడో స్థానంలో పోర్చుగల్ కు చెందిన కరోలిన రైసు నిలిచాయని తెలిపారు. భారతీయ బాస్మతి బియ్యంలో ఎక్కువగా ఫైబర్ ఉంటుంది, అంతేకాకుండా రుచి బాస్మతికి ప్రత్యేక గుర్తింపు లభించింది. ప్రపంచం మొత్తానికి బాస్మతి బియ్యాన్ని భారతదేశం సరఫరా చేస్తుంది. ఈ బాస్మతి బియ్యాన్ని పాకిస్తాన్లో సాగు చేస్తున్నప్పటికీ, ఎగుమతి పరంగా భారతదేశం మొదటి స్థానం నిలిచింది.బాస్మతి సంస్కృత పదాలు వాస్, మయాపుతో రూపొందించారు. వాస్ అంటే సువాసన, మయాప్ అంటే లోతు, మతి అంటే రాణి అని అర్థాలు. అందుకే బాస్మతి బియ్యాన్ని సువాసనలు రాణిగా అభివర్ణిస్తారు. భారతదేశంలో ఎక్కువగా ఉత్తరప్రదేశ్ హర్యానా పంజాబ్, జమ్మూకాశ్మీర్ ఉత్తరాఖండ్‌లో ఈ బియ్యాన్ని సాగు చేస్తున్నారు.భారతీయ బాస్మతి బియ్యం చాలా రుచికరంగా ఉంటుంది. కొద్దిగా తినడంతోనే కడుపు నిండిపోతుంది.ముఖ్యంగా బాస్మతి తినడం వల్ల బరువు సులభంగా తగ్గవచ్చు. దీంట్లో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల ఎక్కువ సేపు ఆకలి వేయదు.దీనివలన సులభంగా బరువు తగ్గవచ్చు. డైట్ ఫాలో అయ్యే వారికి కూడా రోజుకు రెండు పూటలా బాస్మతి బియ్యాన్ని కడుపునిండా తినవచ్చు ఈ విషయాన్ని స్వయంగా ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. అలాగే హైదరాబాదులో బిర్యాని అత్యంత ప్రాచుర్యం చెందిందంటే భారతీయ బాస్మతి రైస్ నే వాడడం గమనించదగ్గ విషయం,అని అభ్యుదయ రైతు ఖండాపు ప్రసాద రావు తెలిపారు.

యువత మత్తుపదర్థాలకు బానిస కాకూడదు : జిల్లా ఎస్పీ మాధవరెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అన్నారు.పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్ మరియు మత్తుపదార్దాల వినియోగం వలన కలిగే అనర్థాలకోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరం అంటే ఏమిటి , సైబర్ నేరాలపై ఉదాహరణగా వివరిస్తూ ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి ఫేక్ లోన్ యాప్ ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్ లను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం , ఆన్లైన్లో జాబ్స్ ద్వారా, వర్క్ ఫ్రం హెూం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ వివిధ రకాలుగా మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు కావున మీరు జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని త్వరగా డబ్బు సంపాదించుకోవాలనే అత్యాశకు వెళ్లి మోసపోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియ చేసారు. వ్యక్తులకు మీ యొక్క బ్యాంక్ వివరాలు కానీ ఓటీపీ కానీ సివివి నంబర్స్ గాని పాస్వర్డ్ గానీ తెలియజేయకూడదని కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఏఐ టూల్, చాట్ జిపిటిల గురించి వివరిస్తూ అవి విజ్ఞానానికి ఎంత ఉపయోగమో వాటిని ఉపయోగించి అంతే అనర్థాలకు పాల్పడుతున్నారని, నీరు లేకపోయినా వుంటారు కానీ ఇంటర్నెట్ లేకపోతే ఉండలేని పరిస్తితులు ఏర్పడ్డాయని వివరించారు. దొంగతనాల వళ్ళ పోయే నగదు కంటే సైబర్ నేరాల వళ్ళ పోయే నగదు మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని ,ఈ నేరానికి పాల్పడే వ్యక్తులు ఎక్కడనుండి చేస్తారో, ఎవరు చేస్తారో, వారి ఆచూకి తెలుసుకోవ డం కష్టతరమని తెలియజేసారు. మాదక ద్రవ్యాల వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు తలెత్తుతాయని, గంజాయి వాడకం వళ్ళ మెదడు అదీనంలో వుండదు దానివల్ల నేరాలకు పాల్పడి జీవితం నాశనం అవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం ఎస్.డి.పి.ఓ అంకిత సురాన, పార్వతీపురం టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.నారాయణ రావు, సోషల్ మీడియా %డ% సైబర్ సెల్ సిఐ జి.డి.బాబు, పార్వతీపురం టౌన్ ఎస్ఐ లు ఎం.గోవింద్, సంతోషి కుమారి కళాశాల ప్రిన్సిపల్ సిఎచ్.చలపతిరావు. వైస్‌ప్రిన్సిపల్ బి.శాంతికుమారి, ఎన్‌సిసి ఆఫీసర్ డి.వి.వి.ఎస్.గుప్త ,కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విజన్ డాక్యుమెంట్‌లో ప్రజల అభిప్రాయాలను పొందుపరచాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : స్వర్ణాంధ్ర-2047 లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్లతో స్వర్ణాంధ్ర విజన్-2047పై గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వర్ణాంధ్రకు రానున్న ఐదేళ్లకు వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు. ఈసందర్భంగా జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సభలు నిర్వహించాలన్నారు. ప్రజల వద్ద నుండి అభిప్రాయాలు సేకరించాలని ఆయన స్పష్టం చేశారు. ప్రణాళికలో ప్రజల సూచనలు, సలహాలను స్వీకరించాలన్నారు. ప్రజా సంబంధమైన వార్షిక ప్రణాళిక ఉండాలని, ప్రజలు భాగస్వాములయ్యేందుకు క్యూ ఆర్ కోడ్ అందుబాటులోకి తెస్తామన్నారు. క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయగానే ప్రజల అభిప్రాయాలను పొందుపరచ వచ్చన్నారు. విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఆర్థిక, సామాజిక అంశాల పట్ల ప్రణాళికలో స్పష్టమైన అంశాలు పొందుపర్చాలని ఆయన సూచించారు. ఈవీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవిన్యూ అధికారి కేశవ నాయుడు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ. ప్రభాకర రావు, జిల్లా పశుసంవర్ధక అధికారి ఎస్ మన్మథరావు, జిల్లా విద్యాశాఖ అధికారి పగడాలమ్మ, జిల్లా ఉద్యాన అధికారి ఎస్ వర ప్రసాద్, జిల్లా మత్స్య శాఖ అధికారి వి. తిరుపతయ్య, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఎంఎన్ రాణి, జిల్లా ప్రణాళిక అధికారి వీర రాజు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ దేవుళ్ల నాయక్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి గయాజుద్దీన్, జిల్లా పరిశ్రమల అధికారి ఎం.వి.కరుణాకర్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన హామీలపై ప్రభుత్వాన్ని నిలదీయాలి

ప్రజలపక్షాన పోరాటాలు చేయాలి

మన్యం జిల్లా వైకాపా నాయకులకు అధినేత జగన్ సూచన

విశాలాంధ్ర -సాలూరు: ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైనందున ప్రభుత్వాన్ని నిలదీయడంతో పాటు ప్రజల పక్షాన అలుపెరుగని పోరా టం వైసీపీ శ్రేణులు చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు మాజీ ఉపముఖ్యమంత్రి రాజన్నదొర తెలిపారు.గురువారం తాడేపల్లిలో వైకాపా అధినేత వైస్ జగన్మోహన్ రెడ్డి మన్యం జిల్లా నేతలతో తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. పార్టీ బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం వందరోజుల పరిపాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు శ్రద్ధకనబరచకుండా ప్రతిపక్షాల మీద దాడులు, అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. ఇటువంటి తరుణంలో నాయకులంతా కార్యకర్తలకు అండగా ఉండాలని సూచించారన్నారు. అలాగే ప్రజలు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారి సమస్యల పరిష్కారం కోసం వైసీపీ శ్రేణులు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దలు బొత్స సత్యనారాయణ, సజ్జల రామకృష్ణారెడ్డి, ఎంపి గుమ్మ తనూజారాణి, మన్యం జిల్లా పార్టీ అధ్యక్షుడు పరీక్షిత్ రాజు, మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి, మాజీ ఎమ్మెల్యేలు అలజంగి జోగారావు, కళావతి తదితరులు పాల్గొన్నారు.

మండలంలో స్పెషల్ ఆఫీసర్ పర్యటన

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్త వీధి మండలంలో కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.బాల సుందర్‌బాబు ఎంపీడీవో ఉమామహేశ్వరరావుతో కలిసి మండలంలో పలు పంచాయితీలలో పర్యటించారు. సంకాడ పంచాయతీలో సచివాలయాన్ని ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డును, అలాగే రింతాడా పంచాయతీలో సచివాలయాన్ని ఎస్‌డబ్ల్యూపిసి షెడ్డును పరిశీలించారు. అనంతరం రింతాడా ఏటిడబ్ల్యు బాలికల పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో హాజరు కరెక్ట్‌గా ఉండాలని అన్నారు. అదేవిధంగా మెనూ కూడా చెక్ చేయడం జరిగింది. పిల్లలకు వండిన ఆహార పదార్థాలను భోజనాన్ని పరిశీలించి రుచి చూడటం జరిగింది. రైస్ క్వాలిటీగా లేకపోవటంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. తదుపరి పర్యటనకు వచ్చేనాటికి పిల్లలకు పెట్టే రైసు క్వాలిటీగా ఉండాలని మళ్లీ పర్యటనకు వచ్చినప్పుడు పరిశీలిస్తామని స్పెషల్ ఆఫీసర్ వార్డెన్‌కు సూచించారు. మెనూ సక్రమంగా అమలు చేయాలని తెలిపారు. మండల ప్రత్యేక అధికారి పి.బాలసుందర్‌బాబుతో పాటు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఈవోపిఆర్డి పాపారావు,డిడిఓ అరుణ్ కుమార్, సెక్రటరీ సూర్య పడాల్ రింతాడ సంకాడ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన బుడితి



విశాలాంధ్ర-పార్వతీపురం : కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్‌ను ఏపీ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు, జిల్లా కోశాధికారి బొత్స గౌరునాయుడులు కలిసి సాలువాతో సత్కరించి పనస మొక్కను బహుకరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం విజన్ 2047 పథక రచనకోసం జరిగే సమావేశంలో మంచి సూచనలు సలహాలతో రైతు తరఫున ఇవ్వాలని ఆహ్వానించారు.

పరిశుభ్రత డ్రైవ్ ఆదర్శవంతంగా జరగాలి

విశాలాంధ్ర-పార్వతీపురం : స్వచ్ఛతా హి సేవ 2024 భాగంగా పరిశుభ్రత డ్రైవ్ ఆదర్శవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లాఅంతటా పరిశుభ్రతకు సంబంధించిన కార్యకలాపాల్లో సమష్టి కార్యాచరణ, పౌరులలో భాగస్వామ్య స్ఫూర్తితో ముందడుగు వేయాలని ఆయన సూచించారు. సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతూ, పరిశుభ్రత లక్ష్య సాధన ధ్యేయం కావాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని మరింత చక్కగా నిర్వహించి పరిశుభ్రమైన పరిసరాలను ఏర్పాటు చేయాలని గురువారం ఒక సందేశంలో పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞలు, డంప్‌ల గుర్తింపు తొలగింపు వంటి కార్యకలాపాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన చెప్పారు. మొక్కల పెంపకం, అవగాహన, ర్యాలీలు, పరిశుభ్రత డ్రైవ్, పార్కులను శుభ్రపరచడం, నిర్వహణ, వర్షపు నీటి నిల్వ, నిర్మాణాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు, రహదారుల శుభ్రత, తాగునీటి నిర్మాణాల శుభ్రత, నిర్వహణపై అవగాహన తదితర కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు. గురువారం జిల్లా వ్యాప్తంగా పరిశుభ్ర కార్యక్రమాలు జరిగాయి. పురపాలక సంఘాల పరిధిలో వార్డుల్లోనూ, గ్రామ పంచాయితీల్లోనూ గ్రామ గ్రామాల్లో వివిధ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. సచివాలయ సిబ్బంది ఇందులో ప్రధానంగా పాల్గొని వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు ఆయా మండలాల్లోనూ, పంచాయతీలోనూ కార్యక్రమాలను పక్కాగా రూపకల్పన చేశారు. గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం, తుప్పలను శుభ్రం చేయడం, కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్, స్ప్రేయింగ్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం, లార్వా నాసిన కార్యక్రమాలు, ఆయిల్ బాల్స్ వివిధ నీటి వనరుల ప్రదేశాల్లో విడుదల చేయడం పెద్ద ఎత్తున చేపట్టారు ప్రజలు కూడా పూర్తిస్థాయిలో ఇందులో భాగస్వామ్యమై గ్రామాల్లో సహకారాన్ని అందజేశారు. వైద్య ఆరోగ్యశాఖ పలు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలను అందించారు. మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు దీన్ని పర్యవేక్షణ చేశారు.

పరిశుభ్రత డ్రైవ్ ఆదర్శవంతంగా జరగాలి : స్వచ్ఛతా హి సేవ 2024 భాగంగా పరిశుభ్రత డ్రైవ్ ఆదర్శవంతంగా జరగాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. జిల్లా అంతటా పరిశుభ్రతకు సంబంధించిన కార్యకలాపాల్లో సమష్టి కార్యాచరణ, పౌరులలో భాగస్వామ్య స్ఫూర్తితో ముందడుగు వేయాలని ఆయన సూచించారు. సామూహిక పరిశుభ్రత కార్యక్రమాలు చేపడుతూ, పరిశుభ్రత లక్ష్య సాధన ధ్యేయం కావాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని మరింత చక్కగా నిర్వహించి పరిశుభ్రమైన పరిసరాలను ఏర్పాటు చేయాలని గురువారం ఒక సందేశంలో పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బహిరంగ ప్రదేశాల్లో స్వచ్ఛత ప్రతిజ్ఞలు, డంప్‌ల గుర్తింపు తొలగింపు వంటి కార్యకలాపాలు పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన చెప్పారు. మొక్కల పెంపకం, అవగాహన, ర్యాలీలు, పరిశుభ్రత డ్రైవ్, పార్కులను శుభ్రపరచడం, నిర్వహణ, వర్షపు నీటి నిల్వ, నిర్మాణాల నిర్వహణపై అవగాహన కార్యక్రమాలు, రహదారుల శుభ్రత, తాగునీటి నిర్మాణాల శుభ్రత, నిర్వహణపై అవగాహన తదితర కార్యక్రమాలను చేపట్టాలని ఆయన సూచించారు. గురువారం జిల్లా వ్యాప్తంగా పరిశుభ్ర కార్యక్రమాలు జరిగాయి. పురపాలక సంఘాల పరిధిలో వార్డుల్లోనూ, గ్రామ పంచాయితీల్లోనూ గ్రామ గ్రామాల్లో వివిధ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టారు. సచివాలయ సిబ్బంది ఇందులో ప్రధానంగా పాల్గొని వివిధ కార్యక్రమాలను నిర్వహించారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు ఆయా మండలాల్లోనూ, పంచాయతీలోనూ కార్యక్రమాలను పక్కాగా రూపకల్పన చేశారు. గ్రామాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడం, తుప్పలను శుభ్రం చేయడం, కాలువలను శుభ్రం చేయడం, బ్లీచింగ్, స్ప్రేయింగ్ కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టడం, లార్వా నాసిన కార్యక్రమాలు, ఆయిల్ బాల్స్ వివిధ నీటి వనరుల ప్రదేశాల్లో విడుదల చేయడం పెద్ద ఎత్తున చేపట్టారు ప్రజలు కూడా పూర్తిస్థాయిలో ఇందులో భాగస్వామ్యమై గ్రామాల్లో సహకారాన్ని అందజేశారు. వైద్య ఆరోగ్యశాఖ పలు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలను అందించారు. మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు దీన్ని పర్యవేక్షణ చేశారు.

సీతానగరం మండలంలో... మండలంలోని 35 గ్రామపంచాయతీల్లో మూడవరోజు స్వచ్ఛత హి సేవా కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. చేసిన కార్యక్రమాలను నిర్ణీత వ్యవధిలోనే పంచాయతీ కార్యదర్శులు దగ్గరుండి అప్లోడ్ చేశారు. జిల్లా అధికారుల ఆదేశాలు మేరకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు.

విక్రాంపురం పంచాయతీలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-కొమరాడ : స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం మూడో రోజు విక్రమ్ పురం గ్రామంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీటీసీ సభ్యులు అయిన దేవకోటి వెంకట నాయుడు ముఖ్య అతిథిగా అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 17వ తేదీని నుండి వచ్చే నెల రెండో తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు కార్యక్రమం ముఖ్యఉద్దేశం గ్రామాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని లేదంటే అనారోగ్యం బారిన పడే అవకాశం ఎక్కువ ఉంటుంది కాబట్టి మన చుట్టుపక్క ఉన్న ప్రదేశాలు మనమే శుభ్రంగా చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భీమయ్య మాజీ ఎంపిటిసి సభ్యులు కొట్టాపు తిన్నాదా ఏఎన్ఎం ప్రమీల గ్రామ సచివాలయ సిబ్బంది ఆశా కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత నిందితులను రిమాండ్‌కు తరలింపు

విశాలాంధ్ర-జికే వీధి : మండలం గంజాయి తరలిస్తున్నవారిని పోలీసులు పట్టుకున్నారు. వారు చెప్పిన సమాచారం మేరకు ముందస్తు ఖచ్చితమైన సమాచారం మేరకు ఎస్సై అప్పల సూరి ఆధ్వర్యంలో పాత విది జంక్షన్ వద్ద వాహనాల తనిఖీలు చేయుచుండగా దారకొండ వైపు నుంచి ఒక ముగ్గురు వ్యక్తులు రెండు పల్సర్ బైక్ ల మీద రాగా పోలీసులు వారిని తనిఖీలు చేయుటకు ఆపగా వారు తప్పించుకోవడానికి ప్రయత్నించారు. వారిలో ఇద్దరిని పట్టుకోగా ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఆ ముగ్గురు వ్యక్తులు కూడా దారకొండకు చెందిన వివిధ గ్రామాల యొక్క యువతగా గుర్తించడమైనదన్నారు. ఒక వ్యక్తి పరారీలో ఉన్నాడు. ఈ కేసులో మొత్తం 22. 69 కేజీల గంజాయిని రెండు కాలేజీ బ్యాగులతో ఉన్నదన్నారు. వారి వద్ద నుండి రెండు బైకులను ఒక సెల్ ఫోను నగదు ను సీజు చేసి వారిని రిమాండ్ నిమిత్తం పంపడమైనది ఎస్ఐ అప్పలసూరి తెలిపారు.

ఎంజెపి గురుకుల పాఠశాల విద్యార్థులు విరాళాలు

విశాలాంధ్ర-కురుపాం : మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల చైర్మన్ డి మణిభూషణ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ పి.సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు, ఆధ్వర్యంలో విద్యార్థులు మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ కలిసి విజయవాడ వరద బాధితుల సహాయార్థం కురుపాం గ్రామంలో విరాళాలు సేకరించారు. గ్రామ ప్రజలు వీరి సేవ నిరతికి కొనియాడారు. విరాళాల రూపేన సేకరించిన 8000/- విరాళాల మొత్తం సీఎం రిలీఫ్ ఫండ్‌కి పంపించారు.

అక్రమంగా ఇసుక తరలించే వాహనాలు పట్టివేత

విశాలాంధ్ర-హుకుంపేట : ఇసుక అక్రమంగా తరలించే వాహనాలు సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ పట్టుకొని స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి తరలించారు. దీనిని సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలో దిగుడుపుట్టు, గరుడపల్లి గెడ్డల వద్ద అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్లు తన దృష్టికి రావటంతో గురువారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీలకు చేసి మూడు వ్యాన్లు, మూడు ట్రాక్టర్లు పట్టుకోగా స్థానిక సీఐ సన్యాసినాయుడు దిగుడుపు ట్టు గ్రామానికి చెందిన ఇసుకతో ఉన్న ట్రాక్టర్లు గురువారం ఉదయం పట్టుకొన్నారు. మండలంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్నట్లు తనకు తెలియటంతో ఈ గ్రామాల్లోకు వచ్చి పట్టుకొన్నాట్లు తెలిపారు. ఇసుక తీయటం మూలంగా గెడ్డల్లో సూడిగుండాలు పెరిగి అమాయక గిరిజనులు మృత్యువాత పడుతు న్నారని తెలిపారు. ఇకపై ఎక్కడ ఇసుక అక్రమంగా తరలించిన వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడు మృతి

విశాలాంధ్ర-పాచిపెంట : మనస్థాపానికి గురై పురుగులు మందు తాగి గిరిజన యువకుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ దానికి విలేకరులకు గురువారం తెలిపారు. పోలీసు వివరాలు ప్రకారం పాచిపెంట మండలం, అమ్మవలస గ్రామానికి చెందిన కోట జగన్నాథం (తండ్రి గంగులు) వయసు 27 సంవత్సరములు అను యువకుడు ఈనెల 15 సాయంత్రం తన గ్రామంలో వ్యక్తిగత కారణాల వలన మనస్తాపం చెంది పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా సాలురు హాస్పిటల్ లో చికిత్స పొంది మెరుగైన వైద్య చికిత్స కొరకు విశాఖపట్నం కేజీహెచ్ కు చికిత్స నిమిత్తం తరలించారు. మృతుడు కోట జగన్నాథం చికిత్స పొందుతూ మరణించినట్లు తల్లి వెంకటమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పాచిపెంట ఎస్సై వెంకట సురేష్ తెలిపారు.

ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-సీతంపేట : కొత్తూరు వెలుగు అసోసియేషన్ వారి ఆధ్వర్యములో "ప్రకృతి వ్యవసాయం పై లక్కాయిగుడలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ప్రకృతి వ్యసాయం చేయటం ద్వారా నేలని ఆరోగ్యంగా ఉంచడం, నీటి సంరక్షణ, జీవవైవిధ్యాన్ని ప్రోస్తహించట, నీరు మరియు వాయు కాలుష్యము తగ్గించడం ద్వారా భవిష్యత్తు తరాల ప్రయోజనాలు కాపాడటం తో పాటు ప్రజలందరికీ సురక్షిత మైన పోషక ఆహారాన్ని అందించటంముఖ్య ఉద్దేశ్యం అని చెప్పడం జరిగింది.ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా రైతుకి పెట్టుబడి చాలా తక్కువ అవుతుందని చెప్పడం. సేంద్రియ ఎరువులు (ద్రవజీవమృతం, ఘన జీవమృతం, నీ మస్త్రం) తయారీ, ఉపయోగాలు ప్రజల పై ఇతర చెడు ప్రభావాలు ఉండవని చెప్పుతూ రసాయనిక ఎరువుల కు అలాగే సేంద్రియ ఎరువులకు గలతేడా వివరించిరి. వరిసాగులో రాజీలేని సూత్రాలు, లైన్ శోయింగ్, కాలిబాటలు, పసుపు అట్టలు, ఉపయోగాలు, గులరాగి విధానం, చిరుధాన్యాలు ప్రాధాన్యత మరియు పంటల విస్తరణ చెప్పుతూ సేంద్రియ ఎరువు తయారీ డెమో చేసి చూపించడం జరిగింది.ఈ శిక్షణకు లక్కయిహూడ బంబడుగూడ, చాపరయిగూడ నుండి 35మంది రైతులు పాల్గొనిరి. ఈ సదస్సు కార్యక్రమంలో రిసోర్స్ పరన్స్ ఎ. చిరంజీవిరావు, ఎస్.ఆనందరావు, ఎస్. నాగేసు తదితరులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

పుష్పగిరి కంటి ఆసుపత్రి మేనేజర్ రమాదేవి

విశాలాంధ్ర-కురుపాం : పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో యస్ సొసైటీ సహకారంతో శుక్రవారం కురుపాం మండలం మూలిగూడ జంక్షన్ ఆవరణలో నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని గిరిజన గ్రామాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పుష్పగిరి సిఎస్ఆర్. మేనేజర్ యు.రమ దేవి కోరారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక యస్ సొసైటీ కార్యాలయంలో మాట్లాడుతూ ముఖ్యంగా కంటి చూపు రెటీనా, ఇతర కంటి సమస్యలు ఉన్నవారు. ఈ శిబిరానికి వస్తె వారికి నిపుణులైన వైదులతో తగిన పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరం అయిన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించటంతోపాటు వారికి భోజనం, రవాణా మరియు వసతి సౌకర్యం కల్పించబడును అలాగే ఆపరేషన్ అయిన తర్వాత మందులు, కళ్లద్దాలు ఉచితంగా అందించి వారంలో ఒకసారి, నెల తర్వాత మరొకసారి పేషెంట్ దగ్గరకి వచ్చి ఫాలోఅప్ టెస్టింగ్ కూడా చేయబడును అని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా తమ ఆధార్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు తీసుకుని రావాలని చెప్పారు.

జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయండి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి బాలరాజు.

విశాలాంధ్ర-చింతపల్లి : జాతీయ (516ఈ) రహదారి నిర్మాణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు అన్నారు. జాతీయ రహదారి గుత్తేదారునితో కలసి గురువారం రహదారి నిర్మాణ పనులపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్ల గ్రామం నుంచి చిన్నగెడ్డ వరకు నిర్మాణం వేగవంతం చేయాలని, ఈ రహదారి గుండా మండల కేంద్రానికి నిత్యం రద్దీగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, రాకపోకలకు అంతరాయం లేకుండా జాతీయ రహదారి నిర్మాణ పనులు చేయాలని, మండల కేంద్రంలోని హనుమాన్ కూడలి వద్ద రింగ్ రోడ్డుగా వేయాలని గుత్తేదారునికి సూచించారు. స్పందించిన గుత్తేదారుడు జాతీయ రహదారి నిర్మాణ పనులు వీలైనంత త్వరగా రహదారి పనులు చేపడతామన్నారు. ఇటీవల కురిసిన తుఫాన్ కారణంగా నిర్మాణ పనులు ఆలస్యం అయ్యాయని ఆయన బాలరాజు దృష్టికి తీసుకువచ్చారు.

పాఠశాలకు టేబుల్, కుర్చీలు, ఇతర పరికరాలు వితరణ

హర్ష వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు

విశాలంధ్ర-అనంతగిరి : మండలంలోనిమారుమూల కివర్ల పంచాయతీ పరిధి టంగలబంధ ప్రాథమిక పాఠశాలకు రాజమహేంద్రవరం ఆర్ఎస్ సేవ స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి కురిసిలు , టేబుల్,పటిక బోర్డు, విద్యార్థులు లకు ఆట వస్తువులు ఇతర పరికరాలు విత్తరణ చేశారు,కిల్లో మీటర్ దూరంలో ఉన్న గంగవరం పాఠశాల కు వర్షాకాలంలో 25 మంది వెళ్లలేని పరిస్థితితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, టంగలబందలో పాఠశాలకు ఉపాధ్యాయుని నియమించాలని సిపిఎం పార్టీ పోరాట ఫలితంగా మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయున్ని నియమించిన విషయం తెలిసిందే ఈ విషయం పలు దినపత్రికల్లో వచ్చిన వార్త కథలను స్పందించిన రాజమహేంద్రవరం అర్ఎస్ సేవా స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ డాక్టర్, కాంత్ స్వాతి ముందుకు వచ్చి కుర్చీలు,బెంచీలు టేబుల్, పట్టిక బోర్డుతో పాటు పాఠశాల చుట్టు ఇనుప కంచె విద్యార్థులకు 30, రకాల ఆట వస్తువులు పంపిణీ చేపట్టడం జరిగిందని ఆమె అన్నారు. 99 పాఠశాల లకు ఇటువంటి సహాయం అందించామని అలాగే గిరిజన ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె, గోవిందరావు గ్రామస్తులు పి,బుచ్చన్న ,సన్యాసిరావు విద్యార్థులు సమస్త సిబ్బంది పాల్గొన్నారు.

మన్యంలో మళ్లీ మొదలైన వర్షాలు

బిక్కుబిక్కుమంటున్న గిరిజనులు

విశాలాంధ్ర-చింతపల్లి : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో కురిసిన వర్షాలతో ఉక్కిరిబిక్కిరైనా మన్య ప్రాంతంలో మళ్లీ వర్షాలు మొదలయ్యాయి. గత వారం రోజుల క్రితం తుఫాన్ కారణంగా మన్య ప్రాంతంలో అతలాకుతలం అయిన సంగతి పాఠకులకు తెలిసిందే. ఆ వరద తాకిడి నుంచి గిరిజన గ్రామాలు ఇంకా తేరుకోలేదు. ఇంతలోనే మళ్లీ వర్షాలు మొదలు కావడంతో మన్య ప్రాంతంలో ఎటువంటి విపత్తు ఏర్పడుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

జాబ్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పని కల్పించండి

ఉపాధి హామీ పథకం సమీక్ష సమావేశంలో ఏపీడీ లోకేష్, ఎంపీడీవో ఆశాజ్యోతి

విశాలాంధ్ర-చింతపల్లి : జాబ్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీడీ లోకేష్, ఎంపీడీవో ఆశాజ్యోతి లు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ కొక్కుల లక్ష్మీనారాయణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన వారాంతపు సమీక్ష సమావేశానికి ఆమె ముఖ్య అతిథులుగా హాజరైన వారు సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఇచ్చిన టార్గెట్ ల ప్రకారం జాబ్ కార్డ్ ఉన్న ప్రతి కుటుంబనికి 100 రోజులు పని కల్పించాలని, గృహ నిర్మాణ శాఖ ద్వారా గృహాలు మంజూరైన అన్ని కుటుంబాలకు 90 రోజులు, బీఎల్ లెవల్ 50 రోజులు, %=% లెవెల్ 40 రోజులు పని కల్పించాలని సూచించారు. హార్టికల్చర్ ప్లాంటేషన్ వేసుకున్న వారందరికీ పిట్టింగ్, ప్లాంటింగ్ చేయించాలని, అమృత్ సరోవర్, పారం పాండ్స్, కమ్యూనిటీ సోక్ ఫిట్స్, వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు త్వరగా పూర్తి చెయ్యాలని, పశువుల షెడ్స్, మేకల షేడ్స్, కోళ్ళ షెడ్స్ గుర్తించిన వాటికి ఎస్టిమేట్స్ రడీ చేసి పరిపాలన ఆమోదానికి పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఈసీ మధు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలడానికి ముఖ్య కారణం అపారిశుధ్యమే

- పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వల్లనే
- వ్యాధుల తీవ్రత పెరిగి మరణాలు
- ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి బాలయ్య

విశాలాంధ్ర-చింతపల్లి : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం వలననే వ్యాధులు ప్రబలి మరణాలు సంభవించే ప్రమాదం ఉందని కనుక ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య లు అన్నారు. పెదబరడ పంచాయతీ చింతలూరు గ్రామంలో డయేరియాతో మరణించిన నాలుగు కుటుంబాలకు ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యుడు పొట్టిక లోవరాజుతో కలిసి గురువారం ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోక పోవడం వల్లనే వ్యాధులు ప్రబలుతున్నాయని, ఇందులో భాగంగానే చింతలూరు గ్రామంలో కొన్ని రోజుల క్రితం వాంతులు, విరోచనాలతో నలుగురు మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే అన్నారు. ఇటువంటి పరిస్థితులు ఉత్తమం కావడానికి గ్రామంలో నెలకొన్న అపారిశుధ్యమే కారణమని తాము అభిప్రాయపడుతున్నామన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడం వలన ప్రవలి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధులు ప్రబలతే వెంటనే సమీపంలోని ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవాలన్నారు. కుటుంబాలకు పెద్ద దిక్కు కోల్పోయిన నాలుగు కుటుంబాలకు మా తరుపున చిరు సహాయం అందిస్తున్నామన్నారు. గ్రామంలో గల పలు సమస్యలను గ్రామస్తులంతా ప్రజా ప్రతినిదుల దృష్టికి తీసుకురాగా తమ పరిదిలోని సమస్యలు పరిష్కరిస్తామని, తమ పరిది దాటిన సమస్యలను సంబంధిత శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, చింతపల్లి ఎంపిటిసి సభ్యురాలు చిందాడ జయలక్ష్మి, మండల కన్వీనర్ పాంగి గణబాబు, మాజీ వైస్ ఎంపీపీ బూసరి కృష్ణారావు, సుబ్బారావు, అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దృశ్య భాష కవితా సంపుటి ఆవిష్కరణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం పట్టణానికి చెందిన ప్రముఖ రచయిత, బాలసాహితీ వేత్త, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నారంశెట్టి ఉమామహేశ్వర రావు రచించిన దృశ్య భాష కవితా సంపుటిని గురువారం జట్టు ట్రస్ట్ కార్యాలయంలో ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయ శిక్షణా శిబిరంలో అతిథుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆవిష్కరణ అనంతరం జట్టు వ్యవస్థాపకులు, కళారత్న డాక్టర్ డి. పారినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో మంచి రచయితగా పేరున్న నారంశెట్టి నిరంతరం అనేక పత్రికలలో తన రచనలతో ప్రజలను, పాఠకులను చైతన్య పరుస్తుంటా రని, వాటిలాగానే దృశ్య భాష కవితా సంపుటి కూడా ఆలోచనలు రేకెత్తించి మంచి పేరు పొందాలని అన్నారు. కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత బెలగాం భీమేశ్వరరావు మాట్లాడుతూ ఇంతవరకు బాల సాహిత్యానికి చెందిన అనేక వర్గాలలో రచనలు చేసిన నారంశెట్టి కలం నుంచి మంచి కవితలతో కూడిన దృశ్య భాష పుస్తకం ఆవిష్కరించబడటం సంతోషంగా ఉందని తెలిపారు. సినీ గీత రచయిత, చిత్రకారుడు తుంబలి శివాజీ మాట్లాడుతూ నారంశెట్టి కవితలు చదివిన తర్వాతే అందుకు తగ్గ ముఖచిత్రం, అట్టవెనుక కవి పరిచయంగా చక్కని కవిత రాసినట్టు, కవితలన్నీ కూడా సమాజ హితం కోరేవిగా, అన్యాయాన్ని, అక్రమాలను ప్రశ్నించేవిగా ఉన్నాయన్నారు. కవి, రచయిత కిలపర్తి దాలినాయుడు మాట్లాడుతూ నారంశెట్టి 45 ఏళ్ల సాహితీ ప్రయాణంలో వెలువడిన ఎన్నో రచనల్లాగానే దృశ్యభాష కవితా సంపుటిలోని కవితలన్నీ పాఠకులను ఆనందాన్నిభూతులకు లోను చేస్తాయని తెలిపారు. రచయిత నారంశెట్టి మాట్లాడుతూ ఎక్కువగా బాలసాహిత్యం, అధ్యాత్మిక సాహిత్యం వ్రాసానని, తగిన సందర్భం, భావావేశం కలిగినప్పుడే కవితలు వ్రాసానని, అలా వ్రాసిన కవితలతో ముద్రించిన దృశ్యభాష కవితా సంపుటి మంచి వేదిక మీద ఆవిష్కరించబడడం సంతోషంగా ఉందన్నారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అతిథుల్లో జిల్లా టూరిజం అధికారి ఎన్. నారాయణరావు, డి.పి.ఎం. షణ్ముఖరాజు, నాబార్డ్ ఎజిఎం ఎస్ దినేష్ కుమార్ రెడ్డి, జట్టు ట్రస్టీ పిఎస్ ప్రకాశరావు, జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి. పారినాయుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బెలగాం భీమేశ్వరరావు , సినీ చిత్ర గీత రచయిత తుంబల శివాజీ, ప్రముఖ కవి, రచయిత కిలపర్తి దాలినాయుడు ఉన్నారు. ఈ సభలో రచయితలు టి. శివకేశవరావు, బివి పట్నాయక్, అల్లువాడ కైలాసరావు, డా. బొంతలకోటి శంకర్రావు, పక్కి రవీంద్రనాథ్, వావిలపల్లి రాజారావు, పెంకి గౌరీశ్వరరావు, డా. మంచిపల్లి గోపినాథ్, డబ్బీరు గోవిందరావు, నల్ల బాలక్రిష్ణారావు, పాయల మురళీకృష్ణ తతదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవాలు

- గర్భిణీలు. బాలింతలు. చిన్నారులకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించండి
- ఎంపీపీ అనూష దేవి. జడ్పిటిసి బాలయ్య. సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు పుష్పలత

విశాలాంధ్ర-చింతపల్లి : గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించవలసిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. గురువారం రాజుపాకల సెక్టర్ పరిధిలోని లోతుగెడ్డ జంక్షన్, బెన్నవరం సెక్టార్ పరిధిలోని కొత్త పాకలు అంగన్వాడి కేంద్రాలలో స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ జి వి రమణి, అదనపు ప్రాజెక్టు అధికారిణి ఆర్ రామలక్ష్మిల ఆధ్వర్యంలో పోషణ మహా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, వైస్ ఎంపీపీ గోపీనాయక శారద , సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షురాలు దురియా పుష్పలత లు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవటం వలన ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. గర్భస్థ సమయం నుంచి ప్రతి గర్భిణి పౌష్టికాహారం తీసుకోవడంతోపాటు వైద్యాధికారుల పర్యవేక్షణలో వారి సలహాలను పాటించడం వలన జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగానూ, జన్మనిచ్చే గర్భిణీలు సుఖవంతంగా ఉండేందుకు దోహదపడుతుందన్నారు. పౌష్టికాహారం తీసుకోకపోవడం వలన రక్తహీనత బారిన పడే అవకాశం లేకపోలేదన్నారు. ప్రతి ఒక్కరికి పౌష్టికాహార ఉపయోగాన్ని తెలియపరచవలసిన బాధ్యత గ్రామాలలో అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాలలో చింతపల్లి 2, పెదబరడ ఎంపీటీసీ సభ్యులు చిందాడ జయలక్ష్మి, పొట్టిక లోవరాజు, హెల్త్ విజిటర్ లక్ష్మి, ఏఎన్ఎం సోములమ్మ, సెక్టార్ల పర్యవేక్షకులు గౌహరున్నీషా, అప్పల నరస, సత్యవతి, ఆయా అంగనవాడి కేంద్రాల కార్యకర్తలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉద్యోగులు సమయాపాలన పాటించకపోతే చర్యలు

ఇద్దరు ఉపాధ్యాయులకు సోకాజ్ నోటీసులు

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సచివాలయ ఉద్యోగులు సమయాపాలన పాటించి విధి నిర్వహణ సక్రమంగా పాటించాలని మండల ప్రత్యేక అధికారి పాడేరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వివిఎస్ శర్మ తెలిపారు గురువారం నాడు మండలంలో భీంపోలు, గుమ్మకోట, చిలకలగెడ్డ పంచాయతీలో సచివాలయాలు పాఠశాలలో తనిఖీ నిర్వహించారు ఇందులో భాగంగా చిలకలగెడ్డ మండల ప్రజా పరిషత్ పాఠశాలను తనిఖీ చేశారు తనిఖీల్లో భాగంగా 29 మంది విద్యార్థులు ఉండగా 48 మంది విద్యార్థులు ఉన్నట్లు హాజరు నమోదు చేసినట్లు గుర్తించి ఈ అదరపు విద్యార్థులతో కలిపి మధ్యాహ్నం భోజన పథకం వంటకం వండినట్టు చూపిస్తున్నట్లు గుర్తించి ఇక్కడ వదిలిన నిర్వహిస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీస్ జారీ చేసి 48 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు లేనియెడల శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అలాగే గుమ్మకోట గురుకుల పాఠశాల తనిఖీ చేసి ప్రిన్సిపాల్ ను హెచ్చరించారు విద్యార్థులకు సక్రమంగా మెనూ ప్రకారం ఆహారం అందించాలని తెలిపారు మరల వచ్చిన సమయానికి ఈ విధమైన మెనూ అందిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు అలాగే సచివాలయ ఉద్యోగులు నిర్దేశించిన సమయానికి సచివాలయానికి చేరుకునే మినిట్ బుక్ తప్పనిసరిగా అమలు చేసి విధులు నిర్వహించాలన్నారు అన్నారు మండల ప్రత్యేక అధికారితో తో పాటు అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అధికారి నగేష్ ఎంపీపీ నేలవేణి రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్రావు కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి చిలకల గడ్డ కార్యదర్శిలావణ్య తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలకు ఘనంగా సీమంతాలు : ఐసిడిఎస్ సిడిపిఓ రమణి

విశాలాంధ్ర-చింతపల్లి : పోషణ మహా కార్యక్రమాలలో భాగంగా అంగన్వాడీల ఆధ్వర్యంలో గర్భిణీలకు ఘనంగా సీమంతాలు నిర్వహించారు. స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మహా కార్యక్రమాలలో సి డి పి ఓ రమణి, ఏ సిడిపిఓ రామలక్ష్మిలు ముఖ్య అతిథులుగా విచ్చేసి ఆయా అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్న గర్భిణీలకు ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ, అంగన్వాడీలు ఆశా కార్యకర్తల సమక్షంలో ఘనంగా సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రమణి మాట్లాడుతూ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఎప్పటికప్పుడు గర్భిణీలను, బాలింతలను, చిన్నారులను గుర్తించి పౌష్టికాహారం అందిస్తున్న ఏకైక సంస్థ ఐసీడీఎస్ అన్నారు. అంగన్వాడి కేంద్రాలు ఉన్న ప్రతి గ్రామంలోనూ గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. చిన్నారులకు అంగన్వాడి కేంద్రాల వద్దనే పౌష్టికాహారం వండి పెట్టడం జరుగుతుందన్నారు. పౌష్టికాహార ఉపయోగాలను ఎప్పటికప్పుడు అంగన్వాడీలు గర్భిణీలకు, బాలింతలకు వివరించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గర్భిణీలు బాలింతలు కూడా సకాలంలో పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆమె సూచించారు. అదే క్రమంలో సుఖ ప్రసవానికి వైద్యారోగ్య సిబ్బందితో సహకరించాలని, ఆసుపత్రి ప్రసవానికే సుముఖత వ్యక్తపరచాలని ఈ సందర్భంగా ఆమె పిలుపు నిచ్చారు.

అగ్నిప్రమాదంలో 2 పశువుల శాలలు దగ్ధం

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మండలం పెద బొండపల్లి గ్రామంలో బుధవారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో 2 పశువుల శాలలు దగ్ధం అయ్యాయి. సమాచారం అందుకున్న పార్వతీపురం అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన రొంపిల్లి తవిటి నాయుడు, యంద్రపు జగన్నాథ లకు చెందిన కలప, వంట చెరకు, పశువుల శాలలు అగ్నికి ఆహుతి అయ్యాయి.